రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

• ఎమ్మెల్యే విజయరమణారావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్‌రూరల్‌: రైతుల సంక్షేమే కాంగ్రెస్‌ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండలంలోని కనుకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రూర్బన్‌ నిధులతో నిర్మించిన గోదాములను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. చైర్‌పర్సన్‌ కోట వీణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. జనవరి నుంచి రైతుభరోసా, వ్యవసాయ కూలీలకు రూ.6వేల సాయం అందిస్తామన్నారు. యాసంగిలో కూడా సన్నాలకు బోనస్‌ వర్తిస్తుందని తెలిపారు. నియోజకవర్గంలో గ్రామాలను కలిపే రోడ్ల విస్తరణ పనులు త్వరలో చేపడతామన్నారు. ఏఎంసీ చైర్మన్‌ ప్రకాశ్‌రావు, డీసీవో శ్రీమాల, చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్‌, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

ఓదెల: మండలంలోని నాంసానిపల్లెలో పలువురు విద్యార్థులకు ఎమ్మెల్యే విజయరమణారావు దుస్తులు పంపిణీ చేశారు. పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్‌ ఆళ్ల సుమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఉపాధి పనుల పరిశీలన



సూచనలు చేస్తున్న డీఆర్‌డీవో

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి మండలంలో చేపట్టిన ఉపాధిహామీ పనులను మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందినిదేవి పరిశీలించారు. మండలంలోని హన్మంతునిపేట, మారెడుగొండ, గుర్రాంపల్లిలో సాగుతున్న పనుల వివరాలను ఏపీవో రమేశ్‌ను అడిగి తెలుసుకున్నారు.

నర్సరీలో విత్తన బ్యాగులు సిద్ధం చేయాలి



పరిశీలిస్తున్న ఎంపీడీవో అలీం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్‌ నర్సరీలో విత్తన బ్యాగులను మంగళవారం ఎంపీడీవో ఎంఏ.అలీం పరిశీలించారు. రాబోయే వర్షాకాలం సీజన్‌లో నిర్వహించే హరితహారం కార్యక్రమానికి మొక్కలు సిద్ధం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ముర్మూర్‌ పంచాయతీ కార్యదర్శి సాదుల కమల ఉన్నారు.

నియామకం

యైటింక్లయిన్‌కాలనీ: నేషనల్‌ కన్జ్యూమర్‌ రైట్స్‌ కమిషన్‌ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు నల్లమాచు ప్రభాకర్‌ ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని కార్యాలయంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్‌రావు నియామకపత్రం అందజేశారు. ప్రభాకర్‌ ఎన్నికపై యైటింక్లయిన్‌ కాలనీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అనంతుల రాజుతో పాటు కాలనీ సంఘం సభ్యులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు.

బదిలీ టీచర్లకు సన్మానం



సన్మానిస్తున్న ఎంఈవో మహేశ్‌

కాల్వశ్రీరాంపూర్‌: కాల్వశ్రీరాంపూర్‌ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, ఎడ్ల విజయలక్ష్మి, కర్ర సమతను మంగళవారం గ్రామస్తులు, ఎంఈవో మహేశ్‌ సన్మానించారు. పాఠశాల మూతపడేలా ఉన్న దశలో అంకితభావంతో పనిచేసి విద్యార్థుల సంఖ్యను పెంచారని ఉపాధ్యాయుల పనితీరును గ్రామస్తులు కొనియాడారు. ఉపాధ్యాయులు సునీత, స్వప్న, మాధవి, భారతి, శైలజ, అరుణ, కిరణ్‌ పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న మహంకాళి స్వామి

కోల్‌సిటీ: నగరపాలక సంస్థ పరిధిలోని 43వ డివిజన్‌లో టీయూఎఫ్‌ఐడీసీ నిధులు రూ.80లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను మంగళవారం నగరపాలక కాంగ్రెస్‌ ఫ్లోర్‌ లీడర్‌ మహంకాళి స్వామి ప్రారంభించారు. నగరాభివృద్ధికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ ప్రత్యేక చొరవ తీసుకున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌ బీసీ సెల్‌ అధ్యక్షుడు గట్ల రమేశ్‌ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌ ఎండీ.ముస్తాఫా, నాయకులు కాల్వ లింగస్వామి, పాతిపెల్లి ఎల్లయ్య, సాల్లు రామస్వామి, రామకృష్ణ, స్వరాజ్‌, అడప కృష్ణ, మంతెన శ్రీకాంత్‌ పాల్గొన్నారు.

చదరంగంపై అవగాహన పెంచుకోవాలి

కాల్వశ్రీరాంపూర్‌: చదరంగంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని చెస్‌ అసోసియేషన్‌ జిల్లా అధ్యక్షుడు గడ్డాల శ్రీనివాస్‌, జాయింట్‌ సెక్రటరీ కెఎం సూరజ్‌ బాన్సింగ్‌ అన్నారు. మండల కేంద్రంలోని వేదవ్యాస హైస్కూల్‌లో మంగళవారం చదరంగం క్రీడపై అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం మండల చెస్‌ అసోసియేషన్‌ కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొక్కిస దేవేందర్‌గౌడ్‌, ప్రధాన కార్యదర్శిగా జూపాక ఉమామహేశ్వర్‌, ఉపాధ్యక్షులుగా కోట సదయ్య, చింతల దేవమణి, సంయుక్త కార్యదర్శిగా మెట్టు శ్రీకాంత్‌, మెట్టు శ్రీలేఖ, కోశాధికారిగా గాదర్ల లావణ్య, కార్యవర్గ సభ్యులుగా తాటికంటి కావ్య, కల్వల అర్చన, స్వాతి, గోపతి జ్యోత్స్న, భూషణవేన శ్రావణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పైపులైన్‌ లీకేజీ.. నీట మునిగిన పొలాలు



కల్వచర్లలో పొలంలోకి వస్తున్న లీకేజీ నీరు

రామగిరి: మండలంలోని కల్వచర్ల లొంకకేసారం శివారులోని పంటపొలాలు మంగళవారం నీట మునిగాయి. కమాన్‌పూర్‌ మండలం గుండారం రిజర్వాయర్‌ నుంచి ముత్తారం మండలం శుక్రవారంపేట టూ టీఎంసీల పైపులైన్‌ కల్వచర్ల వద్ద పైపులైన్‌ లీకేజీ ఏర్పడింది. కల్వచర్లకు చెందిన బోనాల రాజయ్య 3 ఎకరాల వ్యవసాయ భూమి పూర్తిగా మునిగిపోయింది. ఇప్పటికే పంటకు ఎరువులు, పురుగు మందులు అన్ని వేశాక నీటమునిగడంతో నష్టపోతున్నామని వాపోయాడు. ఏటా పైపులైన్‌ లీకేజీలు అవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టం జరిగిన పొలాల్లో అధికారులు సర్వే నిర్వహించి పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్‌ చేశారు. ఈ విషయంపై డీఈఈని వివరణ కోరగా రైతులు ఎయిర్‌వాల్స్‌ డ్యామేజీ చేయడంతో నీటి ప్రవాహంలో హెచ్చుతగ్గులతో లీకేజీలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ఉన్నతాధికారులకు సమాచారం అందించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

కమాన్‌పూర్‌: మండలంలోని పేరపల్లికి చెందిన ఆకుల శ్రావణ్‌, పిట్టల రాజమ్మ, ఆకుల రామయ్య, పోలుదాసరి చంద్రయ్య ఇటీవల మృతి చెందారు. కాగా వారి కుటుంబాలను మంత్రి శ్రీధర్‌బాబు మంగళవారం పరామర్శించారు. మాజీ సర్పంచ్‌ తొగరి అన్నపూర్ణ, తొగరి అశోక్‌ ఉన్నారు. ఇటీవల ఆకుల శ్రావణ్‌కుమార్‌ మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. ఆయన వెంట ఉప్పరి శ్రీనివాస్‌ ఉన్నారు.

ట్రాఫిక్‌ నిబంధనలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సీఐ అనిల్‌కుమార్‌

పెద్దపల్లిరూరల్‌: 'రోడ్డుపై బైక్‌, స్కూటీ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్‌ ధరించాలని, వెంట డ్రైవింగ్‌ లైసెన్సు కలిగి ఉండాలని మీ అమ్మానాన్నకు చెప్పండి' అంటూ ట్రాఫిక్‌ సీఐ అనిల్‌కుమార్‌ విద్యార్థులకు సూచించారు. పెద్దపల్లిలో మంగళవారం గాయత్రీ విద్యానికేతన్‌ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్‌ నిబంధనలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ట్రాఫిక్‌ నిబంధనలపై అవగాహన పెంచుకుని తల్లిదండ్రులకు వివరించి వారు పాటించేలా చూడాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

బీజేపీ రాస్తారోకో

పెద్దపల్లిరూరల్‌: అధికారం ఉందన్న అహంకారంతో దాడులకు దిగితే చూస్తూ ఊరుకోబోమని, ఇలాంటి పద్ధతులను మానుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిలారపు పర్వతాలు అన్నారు. పెద్దపల్లిలో మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి రాజీవ్‌రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్‌ నేతలు దాడికి పాల్పడడాన్ని ఖండించారు. దాడులకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్‌ చేశారు. నాయకులు కావేటి రాజ్‌గోపాల్‌, రాకేశ్‌, కిరణ్‌, రమేశ్‌, తిరుపతి, రాజేంద్రప్రసాద్‌, శ్రీధర్‌, సతీశ్‌, కుమార్‌, ఉమేశ్‌, సంపత్‌, అంజి ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

• సింగరేణి బొగ్గు పట్టివేత

గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్‌ పరిధి లక్ష్మీపురం గ్రామం సమీపంలో రైల్వే వ్యాగన్ల నుంచి బొగ్గు దొంగలిస్తున్నారనే సమాచారం మేరకు ఆర్జీ–1సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి ఆదేశాలతో మంగళవారం సిబ్బంది ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. దీంతో దొంగలు బొగ్గు అక్కడే పడేసి పరారు కాగా బొగ్గును రికవరీ చేసినట్లు తెలిపారు. పట్టుకున్న బొగ్గు విలువ రూ.15వేలు ఉంటుందన్నారు.

• చికిత్స పొందుతూ ఒకరు మృతి

గోదావరిఖని: నగరంలోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో గతనెల 31న కత్తిపోట్లకు గురైన నంది శ్రీనివాస్‌(38) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తన మేనకోడలు భర్త మాట్లాడే పని ఉందని చెప్పి శ్రీనివాస్‌ను బైక్‌పై ఎక్కించుకుని స్థానిక ప్రభుత్వ జూనియర్‌ కళాశాల మైదానానికి తీసుకెళ్లాడు. వెంట తెచ్చుకున్న తల్వార్‌తో ఒక్కసారిగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. అపస్మారక స్థితికి చేరిన శ్రీనివాస్‌ను తొలుత స్థానిక ఆస్పత్రి, ఆ తర్వాత హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని పోలీసులు పేర్కొన్నారు.

• రేషన్‌బియ్యం పట్టివేత

సుల్తానాబాద్‌రూరల్‌: పట్టణంలోని కిరాణం దుకాణాల్లో అక్రమంగా నిల్వ చేసిన రేషన్‌ బియ్యం అమ్ముతుండగా మంగళవారం పట్టుకున్నట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్‌ తెలిపారు. మున్సిపల్‌ కార్యాలయం, శివాలయం రోడ్లలో ఉన్న కిరాణం దుకాణాలను తనిఖీ చేయగా 2.75క్వింటాళ్ల రేషన్‌ బియ్యం పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ బియ్యం ఒడిశా కార్మికులకు అమ్ముతున్నట్లుగా తెలిసిందని వారు చెప్పారు. ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

• క్యాలెండర్‌ ఆవిష్కరణ

సుల్తానాబాద్‌: పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఎంఈవో ఆరెపల్లి రాజయ్య సుల్తానాబాద్‌ ఎంఈవో కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. హెచ్‌ఎంలు దివాకర్‌, రత్నాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మహేశ్వర్‌, మండల సెక్రటరీ కోటేశ్వర్‌రావు, మండల అసోసియేట్‌ ప్రెసిడెంట్‌ శివశరణం, జిల్లా సెక్రటరీ రాజేశం పాల్గొన్నారు.

• లారీల నుంచి డీజిల్‌ చోరీ

సుల్తానాబాద్‌: పట్టణంలోని శాస్త్రినగర్‌ వద్ద నిలిచి ఉన్న లారీల నుంచి డీజిల్‌ చోరీకి గురైనట్లు లారీ ఓనర్‌ జాపతి రాజిరెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు లారీ ఓనర్‌ సిలువేరి రమేశ్‌, గంద్ర రమేశ్‌రావు, రాజిరెడ్డికి చెందిన లారీల నుంచి రూ.30 విలువ చేసే డీజిల్‌ను చోరీ చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాటితో పాటు పలు రకాల చిన్న, చిన్న సామగ్రి ఎత్తుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

• నూతన క్యాలెండర్‌ ఆవిష్కరణ

గోదావరిఖని: వైశ్య న్యూస్‌ క్యాలెండర్‌ను పోలీస్‌ హౌసింగ్‌ బోర్డు మాజీ చైర్మన్‌ కోలేటి దామోదర్‌ మంగళవారం ఆవిష్కరించారు. స్థానికంగా ఉన్న తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో 2025 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వెనిశెట్టి నటరాజశేఖర్‌, డెవలప్‌మెంట్‌ కమిటీ చైర్మన్‌ కొమురవెల్లి సుధాకర్‌, కోశాధికారి చిట్టిమల్ల కిషోర్‌, వైశ్య సంఘం సీనియర్‌ నాయకులు విశ్వనాథం, వైశ్య కిరణం సంపాదకులు చంద్రప్రకాశ్‌ గుప్తా, సీనియర్‌ న్యాయవాది అశోక్‌, వెంకటరమణ పాల్గొన్నారు.

• ఫ్లైఓవర్‌ బ్రిడ్జి నిర్మాణ స్థలం పరిశీలన

ఓదెల: మండలంలోని రూపునారాయణపేట–గొల్లపల్లి గ్రామాల మధ్యలో రైల్వేశాఖ నిర్మించే ఫ్లైఓవర్‌ బ్రిడ్జి నిర్మాణం స్థలాన్ని పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య మంగళవారం పరిశీలించారు. కాజీపేట్‌ నుంచి బల్లార్ష సెక్షన్ల మధ్యలో ప్రయాణికుల ఇబ్బందులను తొలగించడానికి రైల్వేశాఖ ఫ్లైఓవర్‌ బ్రిడ్జి మంజూరు చేసింది. ఓదెల తహసీల్దార్‌ యాకయ్య, తదితరులు ఉన్నారు.

• కొలనూర్‌ను మండలంగా ప్రకటించాలి

ఓదెల: మండలంలోని కొలనూర్‌ను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయరమణారావును కోరారు. ఎలిగేడు మండలంలోని శివపల్లిలో ఎమ్మెల్యేను నివాసంలో మంగళవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మండలం ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారని నాయకులు పేర్కొన్నారు.

• వర్గీకరణకు సంఘీభావం ప్రకటించాలి

రామగుండం: ఎమ్మార్పీఎస్‌ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు లక్ష డప్పులు.. వెయ్యి గొంతుల కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించాలని నాయకులు పిలుపునిచ్చారు. రామగుండం పట్టణంలోని అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాల వేసి మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం సంఘీభావం ప్రకటించారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

డైరెక్టర్‌ను కలిసిన ఎస్సీ, ఎస్టీ నాయకులు



మొక్క అందిస్తున్న నాయకులు

గోదావరిఖని: సింగరేణి ప్రాజెక్టు అండ్‌ ప్లానింగ్‌ డైరెక్టర్‌ వెంకటేశ్వర్‌రెడ్డిని మంగళవారం సింగరేణి ఎస్సీ, ఎస్టీ కేంద్ర నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు మొక్క బహూకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమస్యలు విన్నవించగా సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. నాయకులు యాట ఓదెలు, ఆరెపల్లి రాంచందర్‌, పులి మోహన్‌, ఆకునూరి రాజశేఖర్‌ పాల్గొన్నారు.

10న ముక్కోటి ఏకాదశి వేడుకలు



ఆదివరాహస్వామి

కమాన్‌పూర్‌: మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన శ్రీఆదివరాహస్వామి ఆలయంలో 10న ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కాంతరెడ్డి తెలిపారు. ప్రతి ఏటా ముక్కోటి ఏకాదశి రోజున భక్తులకు ఏడు ద్వారాలతో ఉత్తర ద్వార దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో తెలిపారు.

గుర్తింపు లేని పాఠశాలల్లో బోనఫైడ్‌ చెల్లదు

గోదావరిఖనిటౌన్‌: పట్టణంలోని బ్రిలియంట్‌ స్కూల్‌, సంజయ్‌గాంధీనగర్‌లోని శ్రీచైతన్య హైస్కూల్‌లో ప్రీప్రైమరీ, ప్రైమరీ తరగతులను ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడుపుతున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాఠశాలల యాజమాన్యాలకు నోటీసులు కూడా పంపించామని, అయినా వారు స్పందించడం లేదన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించే ముందు గుర్తింపు ఉందా లేదా అని తెలుసుకొని చేర్పించాలని సూచించారు. అనుమతి లేని పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ఇచ్చిన బోనఫైడ్‌ సర్టిఫికెట్‌ చెల్లదని గుర్తించాలని ఆమె పేర్కొన్నారు.


విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించాలి

మంథని: మంథని ప్రభుత్వ బాలుర జూనియర్‌ కళాశాలలో ఇంటర్మీడియట్‌ విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం టెలీ మానస్‌ ఆధ్వర్యంలో టెలీ మానస్‌ కౌన్సెలర్లు ఓర్సు రాయలింగు, ఇనుములపల్లి జ్యోతి మానసిక ఒత్తిడిని ఎలా జయించాలో వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్‌ కోట ఉష, అధ్యాపకులు ఉన్నారు.

కెరీర్‌ గైడెన్స్‌ ప్రోగ్రాంపై అవగాహన

గోదావరిఖనిటౌన్‌: స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్‌ బాలికల పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం ఇండియా లిటరసీ ప్రాజెక్ట్‌ ఆధ్వర్యంలో కెరీర్‌ గైడెన్స్‌ ప్రోగ్రాంపై అవగాహన కల్పించారు. కోఆర్డినేటర్‌ వి.కరుణాకర్‌, గైడ్‌ కోట కిషోర్‌బాబు విద్యార్థులకు 10వ తరగతి తర్వాత ఉండే వివిధ కోర్సులు, విద్యావకాశాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు వారి ఆసక్తికి అనుగుణంగా కెరీర్‌ను ఎంచుకునేందుకు సైకోమెట్రిక్‌ ఆక్టివిటీ నిర్వహించారు. హెచ్‌ఎం జి.మల్లేషం, టీచర్లు పాల్గొన్నారు.

మేడిపల్లి శివారులో డంపింగ్‌యార్డు వద్దు



పనులు అడ్డుకుంటున్న కార్పొరేటర్‌

జ్యోతినగర్‌: మేడిపల్లి గ్రామ శివారులో చెత్త డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయొద్దని రామగుండం కార్పొరేషన్‌ మూడో డివిజన్‌ కార్పొరేటర్‌ కుమ్మరి శ్రీనివాస్‌ కోరారు. మేడిపల్లి గ్రామ శివారు ఓపెన్‌కాస్టు–4 రోడ్‌లో మున్సిపల్‌ సిబ్బంది డంపింగ్‌ యార్డు ఏర్పాటుకు స్థలం చదును చేయడాన్ని మంగళవారం కార్పొరేటర్‌, గ్రామస్తులు అడ్డుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఇన్నేళ్లు ఓపెన్‌కాస్టు పేలుళ్లకు ఇళ్లు కూలిపోయినా ఇబ్బందులు పడుతూ జీవించామన్నారు. మళ్లీ ఈ ప్రాంతంలో చెత్త డంపింగ్‌ యార్డు ఏర్పాటు చేస్తే గ్రామస్తులకు ఇబ్బందులు కలిగుతాయని వాపోయారు. డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయొద్దని సింగరేణి జనరల్‌ మేనేజర్‌కు, అడిషనల్‌ కలెక్టర్‌కు, కలెక్టర్‌ కార్యాలయంలో వినతిపత్రాలు అందించినట్లు వారు తెలిపారు.



జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాలకు ఉన్న ఇనుప గేటు చిలుముతో ఊడిపోయింది. దీంతో క్రీడా మైదానానికి రక్షణగోడ లేకపోవడంతో పశువులు వచ్చి యథేచ్ఛగా వచ్చి గడ్డి మేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు పాఠశాలకు ఉన్న రెండు గేట్లను మరమ్మతు చేయించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

వాట్సాప్‌ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్‌ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్‌ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

ఘనంగా అనఘాష్టమి వ్రతం



పూజలో జీఎం దంపతులు, అధికారులు

గోదావరిఖని: అనఘాష్టమి వ్రతాన్ని మంగళవారం స్థానిక బంగ్లాస్‌ ఏరియాలో ఘనంగా నిర్వహించారు. లేడీస్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో సామూహిక శ్రీఅనఘాష్టమి వ్రతం(నోము) చేశారు. కార్యక్రమంలో ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్‌, లేడీస్‌ క్లబ్‌ అధ్యక్షురాలు అనిత, సింగరేణి ఆసుపత్రి ఏసీఎంవో కిరణ్‌రాజ్‌కుమార్‌ దంపతులతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గోదావరిఖని: సింగరేణి కార్మికుల ఇన్‌కంటాక్స్‌ సున్నా వచ్చి పేషీట్‌ స్లిప్పులు సవరించాలని హెచ్‌ఎంఎస్‌ ప్రధాన కార్యదర్శి రియాజ్‌ అహ్మద్‌ కోరారు. స్థానిక వకీల్‌పల్లిగనిపై ఏర్పాటు చేసిన గేట్‌ మీటింగ్‌లో మంగళవారం ఆయన మాట్లాడారు. గెలిచిన సంఘాలు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌ చేశారు. మహిళా కార్మికులకు విధులు మార్చిన అధికారులు, వారికి సరైన శిక్షణ ఇవ్వాలన్నారు. సమావేశంలో నాయకులు అయాజుద్దీన్‌, క్రాంతికుమార్‌, ఖాజీమహ్మద్‌, ఇస్మాయిల్‌ నిజామీ, రాజేందర్‌రెడ్డి, అజీమ్‌, కుమార్‌, సది, నజీర్‌, అలీమ్‌, వెంకటేశ్‌ పాల్గొన్నారు.

రైతుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తాం



ఎలిగేడులో రాస్తారోకో చేస్తున్న నాయకులు



జూలపల్లిలో వరినాటు వేస్తూ నిరసన

ఎలిగేడు: రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్‌ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్‌ ఆధ్వర్యంలో రైతుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతిమోహన్‌రావు దంపతులు అన్నారు. మండలకేంద్రంలోని బస్టాండు ఆవరణలో మంగళవారం ధర్నా చేసి రాస్తారోకో చేపట్టారు. విషయం తెలుసుకున్న జూలపల్లి పోలీసులు అక్కడికి చేరుకుని ధర్నాను నిలిపివేశారు. పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, నాయకులు బద్దం తిరుపతిరెడ్డి, తంగెళ్ల కుమార్‌, బాసంపల్లి వినోద్‌, కవ్వంపల్లి బాపయ్య, జల్లి రమేశ్‌, గొల్లె లక్ష్మణ్‌, బోగె సతీశ్‌, బాసంపల్లి రాజేశం, కుమార్‌ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

జూలపల్లి: కాంగ్రెస్‌ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్‌ రఘువీర్‌సింగ్‌ డిమాండ్‌ చేశారు. మండల కేంద్రంలో బీఆర్‌ఎస్‌ నాయకులు, రైతులతో కలిసి వరినాట్లు వేసి నిరసన తెలిపారు. నాయకులు విసారపు వెంకటేశం, సతీశ్‌, కుంట రాజేశ్వర్‌రెడ్డి, కొత్త శ్రీధర్‌, రేషవేని మల్లేశం, మేర శ్రీను, గంగిపెల్లి శ్రీను, జేకే యాదవ్‌, అబ్బు మియా, వెంకట్రావు, అనిల్‌, రాజయ్య ఉన్నారు.

దుకాణాల తొలగింపునకు ప్రణాళిక

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని బుక్కగులాల దుకాణాలు తొలగించడానికి రామగుండం నగరపాలక సంస్థ టౌన్‌ ప్లానింగ్‌ విభాగం దృష్టిపెట్టినట్లు సమాచారం. పోచమ్మగుడి పక్కనున్న షాపింగ్‌ కాంప్లెక్స్‌ ఆధునీకరించడంలో భాగంగా, కాంప్లెక్స్‌ పక్కన, ఎదుట ఉన్న దుకాణాల తొలగింపుపై ప్రణాళికలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం టౌన్‌ప్లానింగ్‌ విభాగం సిబ్బంది బుక్కగులాల దుకాణం వ్యాపారస్తులకు ముందుస్తు సమాచారం కూడా ఇచ్చారని తెలిసింది. రెండురోజుల క్రితం షాపింగ్‌ కాంప్లెక్స్‌ ఎదుట ఉన్న దుకాణాల పేర్లు, వాటి నిర్వాహకుల వివరాలను సేకరించారు.

పశుసంపదను పెంచాలి

మంథని: రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువులను పెంచాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్‌ రవికుమార్‌ అన్నారు. ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్‌ రాఘవ ఆధ్వర్యంలో మంగళవారం మంథని మండలం విలోచవరంలో ఉచిత పశువైద్య శిబిరం, కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన దూడల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నట్టల నివారణ మందులు తాగించారు. గేదెలకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, కృత్రిమ గర్భధారణ చికిత్సలు, దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. గోపాలమిత్రులు మల్లేశం, సంజీవ్‌, రామకృష్ణ ఉన్నారు.

కొలనూర్‌లో సహకార సంఘం సొసైటీకి గ్రీన్‌సిగ్నల్‌

ఓదెల: మండలంలోని కొలనూర్‌లో సహకార సంఘం సొసైటీ, గోదాముల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్‌ సిగ్నల్‌ ఇచ్చిందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. ఎలిగేడు మండలం శివపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం కలిసిన కొలనూర్‌ గ్రామస్తులు, రైతులకు ఎమ్మెల్యే తీపికబురు తెలిపారు. రైతుల సౌకర్యార్థం మండలంలో రెండో సొసైటీ గోదాముల నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపితే అనుమతి ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటయ్యే సొసైటీకి గోదాముల పక్కా భవనాలకు స్థలం సేకరించాలని ఎమ్మెల్యే సూచించారు.

మండలంలో కొత్తగా రెండు పంచాయతీలు!

కమాన్‌పూర్‌: మండలంలో కొత్తగా రెండు గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడానికి అధికారులు కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించినట్లు సమాచారం. మండల విభజన జరిగిన నేపథ్యంలో ప్రస్తుతం మండలంలో 9 పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా కమాన్‌పూర్‌ పంచాయతీలోని కిష్టంపల్లె, పిల్లిపల్లె, బాపూజీ నగర్‌ను కలుపుకొని కిష్టంపల్లెను పంచాయతీగా, జూలపల్లి పంచాయతీ పరిధిలోని ముల్కలపల్లిని పంచాయతీగా ఏర్పాటు చేయడానికి మండల అధికారులు కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపినట్లు తెలిసింది. కొత్తగా కిష్టంపల్లె, ముల్కలపల్లిని పంచాయతీలుగా ఏర్పాటు చేస్తే మండలంలో 11 పంచాయతీలు కానున్నాయి.